పత్రికా ప్రకటన

కంకిపాడు, సెప్టెంబరు, 21. రేషన్ కార్డుదారులకు నాణ్యమైన బియ్యం అందించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింటు కలెక్టరు డా.కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. కంకిపాడు మండలం ఉప్పులూరులో శనివారం బియ్యం బఫర్ గోడౌన్‌ను జాయింటు కలెక్టరు మధవీలత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డా.మాధవీలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సరఫరా చేయాలని ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని, జిల్లాలోని 9 బియ్యం బఫర్ గోడౌన్లలో నిల్వ ఉన్న బియ్యం నాణ్యతను పరిశీలిస్తున్నామన్నారు. బియ్యం నాణ్యత పరిశీలించేందుకు తన అధ్యక్షతన జిల్లా కమిటీ ఏర్పాటైందన్నారు. కమిటీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు, జిల్లా పౌర సరఫరాల అధికారి, పౌర సరఫరాల సంస్థ నుండి సాంకేతిక నిపుణులు, వేరే జిల్లా నుండి సాంకేతిక నిపుణులు సభ్యులు ఉంటారన్నారు. ఈ కమిటీ సభ్యులందరూ రైస్ మిల్లర్ల సమక్షంలో బియ్యం బఫర్ గోడౌన్లలలో బియ్యం శాంపిల్స్‌ను సేకరించి, వాటిని పరిశీలించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుదారులకు అందించే నాణ్యమైన బియ్యంలో నూకల లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉప్పులూరు బియ్యం బఫర్‌గోడౌన్‌లో 143 బియ్యం శాంపిల్స్‌ను తీసుకున్నామని, శుక్రవార ం జగ్గయ్యపేటలో 6 శాంపిల్స్‌ను సేకరించామన్నారు. అనంతరం విజయవాడ రూరల్ మండలం రాయనపాడులో బియ్యం బఫర్ గోడౌన్‌ను జాయింటు కలెక్టరు డా.మాధవీలత పరిశీలించారు.

జాయింటు కలెక్టరు వెంట పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శ్రీమతి రాజ్యలక్ష్మి, తదితరులు ఉన్నారు.

---

డివిజనల్ పౌర సంబందాధికారి, విజయవాడ వారిచే జారీ చేయబడినది.

Created by Universal Document Converter